# “స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర” కార్యక్రమం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తిరుపతిలో ఘనంగా నిర్వహణ -ఏప్రిల్ 2026 థీమ్: “జల ధార - జల హారతి”





ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి.
తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర” కార్యక్రమంలో భాగంగా, 18-04-2026 శనివారం నాడు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తిరుపతి నందు మెడికల్ సూపరింటెండెంట్ మరియు ఇంచార్జి ఎమ్మార్వో ఆధ్వర్యంలో “జల ధార – జల హారతి” థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం ఘనంగా నిర్వహించబడినది. కార్యక్రమ వివరాలు: 1. ప్రారంభం: ఉదయం 9–15 గంటలకు ఆసుపత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మార్వో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2. జల సంరక్షణ ప్రతిజ్ఞ: “నీటిని సంరక్షిద్దాం – భవిష్యత్తును కాపాడుకుందాం” అనే నినాదంతో వైద్యులు, సిబ్బంది, రోగుల బంధువులతో ప్రతిజ్ఞ చేయించారు. 3. ఇంకుడు గుంతల ఏర్పాటు: ఆసుపత్రి ఆవరణలోని రూఫ్ టాప్ రెయిన్ వాటర్ భూమిలోకి ఇంకేందుకు 1 ఇంకుడు గుంత ఏర్పాటు చేసి “జల హారతి” నిర్వహించారు. 4. అవగాహన సదస్సు: గర్భిణులు, బాలింతలకు “పరిశుభ్రమైన నీరు – ఆరోగ్యమైన తల్లి, బిడ్డ” అనే అంశంపై లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అవగాహన కల్పించారు. డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి నీటి ద్వారా వచ్చే వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. 5. పారిశుధ్య డ్రైవ్: ఆసుపత్రి ఆవరణ, వార్డులు, టాయిలెట్లు, డ్రైనేజీ కాలువలు, వాటర్ ట్యాంకులు పూర్తిగా శుభ్రం చేయించారు. నీరు నిల్వ ఉండకుండా బ్లీచింగ్ చల్లించారు. 6. గ్రే వాటర్ మేనేజ్మెంట్: ఆసుపత్రి లాండ్రీ, కిచెన్ నుండి వచ్చే వ్యర్థ నీటిని గార్డెన్‌కు మళ్లించే ఏర్పాట్లను పరిశీలించారు.

డా. నిర్మలదేవి ఇంచార్జి మెడికల్ సూపరింటెండెంట్ సందేశం:
“ప్రసూతి ఆసుపత్రి అంటేనే శుభ్రతకు, భద్రతకు మారుపేరు. తల్లీ-బిడ్డ ఆరోగ్యానికి పరిశుభ్రమైన నీరు, పరిసరాలు చాలా ముఖ్యం. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమైన ‘స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర’ సాధనలో మన ఆసుపత్రి ముందుండాలి. ప్రతి సిబ్బంది, ప్రతి గర్భవతి, బాలింత బంధువు ఇందులో భాగస్వామ్యం కావాలి. మన ఆసుపత్రికి ఫైవ్ స్టార్ గార్బేజ్ ఫ్రీ సర్టిఫికేషన్, ఓడీఎఫ్ సాధించడమే మన లక్ష్యం” అని తెలిపారు.

డా. ప్రసన్న రాగూర్ ఇంచార్జి ఎమ్మార్వో విజ్ఞప్తి: “గర్భిణులు త్రాగే నీరు ఎల్లప్పుడు కాచి చల్లార్చినది లేదా ఫిల్టర్ చేసినదై ఉండాలి. ఆసుపత్రిలో అన్ని వార్డుల్లో ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశాం. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, టాయిలెట్లు పరిశుభ్రంగా వాడటం ప్రతి ఒక్కరి బాధ్యత” అని సూచించారు. పాల్గొన్నవారు: డా. శ్రీనివాసులు ఇ హాస్పిటల్ నోడల్ ఆఫీసర్, డా శ్రీకర్ ఆరోగ్యశ్రీ నోడల్ ఆఫీసర్, డా నిర్మలమ్మ లెక్చరర్ ఇన్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, కళావతి నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్స్ , స్టాఫ్ నర్సులు, కౌన్సిలర్స్ ,నర్సింగ్ స్టూడెంట్స్, సెక్యూరిటీ సిబ్బంది , శానిటేషన్ సిబ్బంది, గర్భవతుల బంధువులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడింగ్, పర్మిట్ లేని ట్రిప్పర్ వాహనాలపై ఎంవిఐ కొరడా

## వాహనాల యజమానులపై 4,54,560 రూపాయలు జరిమాన.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.
నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్,పన్ను చెల్లించకుండా,పర్మిట్ లేని ట్రిప్పర్ వాహనాలపై పుత్తూరు మోటార్ వాహనాల తనిఖీ అధికారి పి చంద్రశేఖర్ కొరడా జలుపించారు.శనివారం సత్యవేడు ప్రాంతంలో తమిళనాడుకు గ్రావెల్ తరలిస్తున్న పలు వాహనాలను పుత్తూరు ఎంవిఐ చంద్రశేఖర్ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అధిక లోడ్తో ప్రయాణిస్తున్న వాహనాలు, చెల్లుబాటు అయ్యే పర్మిట్ లేకుండా, వాహన పన్ను చెల్లించకుండా రహదారులపై నడుపుతున్న పలు టిప్పర్ వాహనాలు పట్టు పడడంతో కేసులు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి 4,54,560 రూపాయలను జరిమాన విధించినట్టు ఈ సందర్భంగా పుత్తూరు ఎంవిఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేవలం అధిక లోడ్ తో తరలి వెళ్తున్న వాహానాలపై మాత్రమే 4,10,000 రూపాయలు ప్రత్యేకంగా వసూలు చేయడం జరిగిందన్నారు.ఈ క్రమంలో వాహన యజమానులు డ్రైవర్లకు ఎంవిఐ చంద్రశేఖర్ పలు సూచనలు ఇచ్చారు.అనుమతించిన



పరిమితికి మించి అధిక లోడ్‌తో వాహనాలను నడపరాదన్నారు.వాహనాలకు సంబంధించిన పర్మిట్,ట్యాక్స్,ఫిట్‌నెస్,బీమా వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా ఉంచుకోవాలన్నారు. గ్రావెల్ వంటి లోడును తప్పనిసరిగా టార్పాలిన్తో కప్పి రవాణా చేయాలన్నారు.అతివేగం చేయకుండా, నియమిత వేగ పరిమితిని పాటించాలన్నారు. గ్రామాల గుండా ప్రయాణించే సమయంలో గ్రామ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ధూళి,శబ్ద కాలుష్యం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా ప్రాణ నష్టం ఆస్తి నష్టం నివారించవచ్చని స్పష్టం చేశారు. అధిక లోడ్ ,అతివేగం వల్ల వాహనాల నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇది చివరకు రోడ్డు ప్రమాదాలకు దారితీయవచ్చని ఆయన సూచించారు.ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని,ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు.టిప్పర్ వాహన యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, సురక్షితంగా మరియు బాధ్యతతో వాహనాలను నడపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సామాన్యులకు రాహు కేతు పూజలను దూరం చేయకండి రూ. 500 రాహు కేతు పూజలు కొనసాగించాలి : అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
ప్రముఖ రాహు – కేతు సర్ప దోష నివారణ క్షేత్రం అయిన శ్రీకాళహస్తి దేవస్థానంలో నియోజకవర్గ ప్రజలకు ప్రతి బుధవారం సామూహిక రాహు కేతు పూజలు నిర్వహిస్తామని పాలకమండలి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. కేవలం నిమ్మకాయలు పెట్టి పూజలు చేస్తే అవి సామూహిక రాహుకేతుల పూజలు కావని, అలాంటి పూజలను క్షుద్ర పూజలు అంటారని తెలిపారు. వాస్తవానికి రాహుకేతు, సర్ప దోష నివారణ పూజలు చేసుకోవడానికి దేశ విదేశాల నుండి భక్తులు విచ్చేస్తున్నారని గుర్తు చేశారు. ఐదు తలలు ఉన్న నాగ పడగ కేతువు అని ఒకతల ఉన్న నాగ పడగ రాహు అని అన్నారు.రాహు కేతుల ప్రతిరూపాలైన వెండి నాగపడకలు పూజలో ఉంచి, పుష్పాలు, నల్లగుడ్డ,ఎర్రగుడ్డ, పసుపు, కుంకుమ నాగపడుగలపై వేస్తూ పూజ చేస్తే అది వ్యక్తిగతంగా పూజ చేస్తున్నట్లు అవుతుందని గుర్తు చేశారు, రాహు కేతు గ్రహదోషాలు కేవలం వ్యక్తిగతంగా ఉంటాయే కానీ సామూహికంగా ఉండవని అన్నారు. అందువల్ల సామాన్య భక్తులకు అందుబాటులో ఉన్న 500 రూపాయల రాహు,కేతు పూజలను యధావిధిగా ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.500 రూపాయలు రాహు కేతు పూజలు రద్దు చేస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేవస్థానంలో వెండి కొరత లేదని,తాను చైర్మన్ గా వున్న హయాంలో వెయ్యి కిలోలు వెండి కొన్నామని, అంతకు ముందు కూడా ఆలయంలో వెండి నిల్వలు ఉన్నాయన్నారు.పూజలు చేసుకున్న తర్వాత ఆయన వెండి నాగ పడగలు మింట్ ద్వారా తిరిగి వెండి కరిగించి నాగ పడగలు తయారు చేస్తూ వున్నారని తెలిపారు. అందువల్ల వెండి ధర పెరుగుదలను సాకుగా చూపి 500 రూపాయల రద్దు చేయడం సమంజసం కాదన్నారు.హొహొదేవస్థానం పాలకమండలి, ఈవోలు ఈ విషయంలో పునరాలోచించి 500 రూపాయలు పూజలు యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో చేస్తామని హెచ్చరించారు.స్థానికులపై అభిమానం ఉంటే ప్రతీ రోజు స్థానికులకు ఉచితంగా అంతరాలయ దర్శనం కలిపించాలని ఆలయ అధికారులు, పాలక వర్గం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మెడికల్ కిట్ల పంపిణీ

- జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్ చేతుల మీదుగా అందజేత.
- వేసవి ఎండల దృష్ట్యా అత్యవసర సేవల కోసం ప్రత్యేక చర్య.
- డ్యూటీలో ఉన్న సిబ్బంది ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు కిట్ల వినియోగం. తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఈరోజు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి మెడికల్ కిట్లను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., అందజేశారు. తీవ్ర వేసవి ఎండల నేపథ్యంలో రహదారులపై విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది





ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది ఎండలు, కాలుష్యం, దీర్ఘకాలిక విధుల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని, వారి ఆరోగ్యం పరిరక్షణ పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ మెడికల్ కిట్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే డ్యూటీలో ఉన్న సమయంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ స్పందన కోసం ఈ కిట్లు ఉపయోగకరంగా ఉంటాయని, సిబ్బంది వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం మరియు ఆరోగ్య భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి శ్రీమతి గీత కుమారి, సీఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్లకూరు జంక్షన్, పోటుపాళెం రోడ్డు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై స్పష్టత

## నిర్మాణం కోసం ఇప్పటికే రూ.45.82 మంజూరు అయినట్లు తెలిపిన ఎంపీ గురుమూర్తి



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు.
జాతీయ రహదారిపై చిల్లకూరు క్రాస్ రోడ్ (పోటుపాళెం రోడ్డు) వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సమస్యను ఆయన తొలిసారిగా 14 జూన్ 2022న కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి లేఖ ద్వారా తెలియజేశారు. ఆ లేఖలో కృష్ణపట్నం పోర్టు ట్రాఫిక్, జాతీయ రహదారిపై రాకపోకల కారణంగా చిల్లకూరు జంక్షన్ వద్ద ట్రాఫిక్ తీవ్రంగా పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆ లేఖలో వివరించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం లేదా రహదారి పునర్నిర్మాణం అత్యవసరమని కోరారు. అనంతరం పలు పర్యాయాలు ఆయనతో బేటీ అయిన ఎంపీ గురుమూర్తి ఈ అంశం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఈ అంశాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు 2025 ఫిబ్రవరి 6న లోక్‌సభలో ప్రశ్న సంఖ్య 498 రూపంలో లేవనెత్తారు. చిల్లకూరు వెహికులర్ అండర్ పాస్ నిర్మాణానికి రూ. 45.82 కోట్ల అంచనాతో ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఇందులోనే పాదచారుల రహదారిని సురక్షితంగా దాటేందుకు కూడా ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, పనులు ప్రారంభమైన తర్వాత సుమారు 15 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నాయని సంబంధిత జాతీయ రహదారుల శాఖాధికారుల సమాచారం.

# అమరావతి హాస్పిటల్ 19వ వార్షికోత్సవం - సేవా దృక్పథంతో డయాలసిస్ కేంద్రం విస్తరణ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
స్థానిక గూడూరు పట్టణంలోని ప్రముఖ వైద్యశాల అమరావతి హాస్పిటల్ 19వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా శనివారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మరియు ప్రగతి కుటుంబ సభ్యులు హాస్పిటల్ అధినేతలు డాక్టర్ రమణయ్య, నిర్మల దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాటల్లో: ”గూడూరు ప్రాంత ప్రజలకు గత 18 ఏళ్లుగా అమరావతి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ఎంతో అభినందనీయం. డాక్టర్ రమణయ్య కేవలం వైద్యుడిగానే కాకుండా, సేవా దృక్పథం కలిగిన వ్యక్తిగా ఈ ప్రాంతంలో మంచి గుర్తింపు పొందారు. నేడు 19వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో, వారు మరిన్ని అత్యాధునిక వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. తెలియజేశారు, వార్షికోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని హాస్పిటల్ అధినేతలు ఒక కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. వారు మాట్లాడుతూ:మెరుగైన డయాలసిస్ సేవలు: ప్రస్తుతం హాస్పిటల్‌లో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తుల అవసరాలను గుర్తించి, రేపు (ఆదివారం) మరో 12 కొత్త డయాలసిస్ మిషన్లను ప్రారంభిస్తున్నాము. మొత్తం సామర్థ్యం: దీనితో హాస్పిటల్‌లో మొత్తం డయాలసిస్ మిషన్ల సంఖ్య 20కి చేరుకుంటుంది.

# ఎస్వీ డిఫెన్స్ కాలేజీ -గురుకుల పాఠశాలలో కార్యక్రమాల నిర్వహణ

## భద్రత, అప్రమత్తతపై కీలక సూచనలు



ప్రజా భూమి తిరుపతి 18:
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత, సీఐ తమీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలను మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీమతి శ్రీలత, మరియు సీఐ తమీమ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎస్వీ డిఫెన్స్ కాలేజీ మరియు గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, మహిళలు మరియు బాలల భద్రత, విద్యార్థులు ఎదుర్కొనే వివిధ సమస్యలపై విపులంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు అపరిచితులపై విశ్వాసం ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలి, అనుమానాస్పద కాల్స్, మెసేజులు, లింకులను స్పందించకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించాలని, చట్టపరమైన సహాయం పొందడానికి ముందుకు రావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, తమ సందేహాలను వ్యక్తపరచగా, అధికారులు సమగ్రంగా సమాధానాలు అందించారు. ఈ అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంలో దోహదపడతాయని తెలిపారు.

# కలెక్టర్ తో బేటి అయిన రెడ్డివారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని వారి రాకార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తి ఈశ్వరుని వస్త్రముతో సత్కరించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి. తిరుపతి జిల్లా పరిధిలోని తిరుపతి కార్పొరేషన్ నందు గత ప్రభుత్వము కాలం నుండి పెండింగ్ ఉన్న గ్రంథాలయ చెస్ బకాయిలు రూపాయలు27 కోట్లు శ్రీకాళహస్తి మున్సిపాలిటీ నుండి రూపాయలు మూడు కోట్లు పుత్తూరు మున్సిపాలిటీ నుండి ఒక కోటి రూపాయలు మొత్తం 31 కోట్లు రూపాయలు గ్రంథాలయచెస్ రావలసి ఉండగా పంచాయతీల నుండి కూడా రావలసినటువంటి చెస్ బకాయిలను గ్రంథాలయాలకు త్వరగా ఇప్పించాలని వారికి వినతిపత్ర రూపంలో అందించడం దానికి వారు సానుకూలంగా స్పందించి త్వరలో ప్రత్యేక సమావేశాన్ని ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ జిల్లా కార్యదర్శి మరియు కమిషనర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియపరుస్తూ సంబంధిత అధికారుల ను ఆ రూపంగా రూపకల్పన చేయాలని వారు ఆదేశించడం జరిగింది చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి . మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గ్రంథాలయాలు మునగడ ప్రశ్నార్థకంగా ఉంది నిధులు కొరతతో ఉద్యోగులకు జీతం పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వలేని స్థితి పాఠకులకు కనీస అవసరాలు తీర్చలేని పరిస్థితుల్లో ఉంది అటువంటి పరిస్థితుల నుండి గ్రంథాలయాలకు రావాల్సినటువంటి 8% చెస్ బకాయిలు ఇప్పించాల్సిందిగా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు . మంత్రినారా లోకేష్ డిజిటల్ గ్రంథాలయాలు రూపకల్పన చేయాలని ఆలోచనలో ఉన్నారు అది సాధ్యం కావాలంటే నిధులు సాధ్యమైనంత విడుదల చేయాల్సిందిగా కలెక్టర్ ని కోరడం జరిగింది కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# శక్తి టీం అవగాహన కార్యక్రమం - మహిళల భద్రతపై చైతన్యం



ప్రజాభూమి తిరుపతి 18
శక్తి టీం సభ్యులు పెద్ద మార్కెట్ ప్రాంతంలో మూవింగ్ నిర్వహిస్తూ, అక్కడ ఉన్న మహిళలకు ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలు, సైబర్ క్రైమ్ (సైబర్ నేరాలు), చైల్డ్ లేబర్ (శిశు కార్మికత్వం), చైల్డ్ అబ్యూస్ (పిల్లలపై దుర్వినియోగం), ఉమెన్ ట్రాఫికింగ్ (మహిళల అక్రమ రవాణా) వంటి అంశాలపై వివరించారు.అదేవిధంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, చైన్ స్నాచింగ్స్ (బంగారు గొలుసులు లాక్కోవడం), గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి చుట్టుపక్కల తిరిగితే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేశారు. రాపిడో బైక్, ఆటో ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా సూచనలు ఇచ్చారు.ఇక అత్యవసర సమయంలో ఉపయోగపడే శక్తి యాప్, 112 కాల్ సేవల గురించి వివరించి, ప్రతి మహిళ ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.మహిళలు అప్రమత్తంగా ఉంటేనే నేరాలను అరికట్టవచ్చని, భద్రత కోసం ముందస్తు జాగ్రత్తలు అత్యంత ముఖ్యమని శక్తి టీం స్పష్టం చేసింది.

# మాజీ పంచాయతీ పాలకులకు ఘన సన్మానం




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజులకండ్రిగ పాఠశాల ఆవరణ నందు ఇటీవల పదవికాలం ముగిసిన పంచాయితీ పాలకులు మాజీ సర్పంచ్ కడివెళ్ల చెంగల్ రాజు మరియు మాజీ వైస్ సర్పంచ్ రాయపనేని జమున మరియు వార్డ్ మెంబర్లను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గడిచిన ఐదేళ్ల కాలంలో వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో మా గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో అవసరమున్న చోట్ల సీసీ రోడ్లు వేశామని ఎంతో కాలంగా అపస్మృతంగా ఉన్న డ్రైనేజ్ సమస్య పరిష్కరించడమైనదన్నారు. పంచాయతీలో ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా చేసామన్నారు. లైట్ల సమస్యకు ఎంపీ నిధులతో గ్రామంలో సంపూర్ణంగా కొత్త లైట్లు వేశామన్నారు.ఇంకా గ్రామంలో పారిశుద్ధం పాటింపజేస్తూ గ్రామాభివృద్ధికి అనునిత్యం పాటుపడుతూ గ్రామంలో తాగునీటి సమస్య మరియు గ్రామంలో ఎటువంటి సమస్యలు రానీయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించడమైనదని ఈ ఐదేళ్ల ప్రజాసేవ సంతృప్తికరంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీలోని గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం - అక్షయ తృతీయ నాడు జిల్లావ్యాప్తంగా ‘విజిలెన్స్ డే’

ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు,
బాల్య వివాహమనేది సామాజిక నేరమని, అక్షయ తృతీయ వంటి పర్వదినాల ముసుగులో పసిపిల్లల జీవితాలతో ఆడుకోవడం క్షమించరాని నేరమని అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హెచ్చరించారు. అక్షయ తృతీయను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం, ఐసీడీఎస్, ఐసీపీఎస్, ‘చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ’, ‘జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్’ సంయుక్తాధ్వర్యంలో శనివారం నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించడంతో




పాటు ‘విజిలెన్స్ డే’ (అప్రమత్తత దినోత్సవం) పాటించారు. అనంతరం ఈ అంశంపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.
2030 నాటికి సంపూర్ణ మార్పు : చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ ఐ. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే జిల్లాలో బాల్య వివాహాల సంఖ్య గణనీయంగా తగ్గిందని హర్షం వ్యక్తం చేశారు. ‘జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్’ నెట్‌వర్క్ భాగస్వామ్యంతో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 2030 నాటికి నెల్లూరు జిల్లాను ‘బాల్య వివాహ రహిత జిల్లా’గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందుకోసం పంచాయతీలు, పాఠశాలలు, మత పెద్దలను భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు.
చట్టం అతిక్రమిస్తే కఠిన చర్యలు : బాల్య వివాహాల నిషేధ చట్టం-2006 (పిసిఎంఎ) ప్రకారం వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. నేరం రుజువైతే రెండేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధిస్తారని హెచ్చరించారు. ఐసీడీఎస్ సీడీపీఓ మెహబూబ్ బి, ఐసీపీఎస్ అధికారిణి ఎస్. సుమలత మాట్లాడుతూ.. వివాహాల సీజన్‌లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహ ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం బుజ్జమ్మ, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ గోవిందు శంకరయ్య, కౌన్సిలర్ మున్వర్ సుల్తానా, పొదుపు సంఘాల మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్

ఆదివారం, ఏప్రిల్ 19, 2026




## విద్యార్థుల నడవడికే వారి భవిష్యత్తుకు పునాది : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**పెదన బల్లిపర్రు గురుకులంలో రూ. 42 లక్షలతో నిర్మించిన సానిటరీ కాంప్లెక్స్ ప్రారంభం**

**ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలిసి మొక్కలు నాటి, శ్రమదానం చేసిన కలెక్టర్**

**గుర్రపుడెక్క ఉత్పత్తులు, సేంద్రియ ఎరువుల ప్రదర్శన పట్ల హర్షం**

పెడన/మచిలీపట్నం

(ప్రజా భూమి బ్యూరో కృష్ణాజిల్లా ): విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణ, పరిశుభ్రత, వేకువజామున నిద్రలేచి చదువుకోవడం వంటి అలవాట్లు చేసుకుంటే వారి జీవితాల్లో బంగారు భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్బోధించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెడన మండలం బల్లిపర్రు గురుకుల పాఠశాలలో రూ. 42 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గారితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు.విద్యార్థులకు దిశానిర్దేశం - కలెక్టర్ మాటల్లో..పరిశుభ్రత బాధ్యత మనదే: సానిటరీ కాంప్లెక్స్ నిర్మించడం సులభం, కానీ దానిని నిరంతరం శుభ్రంగా ఉంచుకోవడం విద్యార్థుల బాధ్యత. నెల తర్వాత మళ్లీ వస్తాను, అప్పుడు కూడా ఇలాగే పరిశుభ్రంగా ఉండాలి. ముందుచూపుతో చదవండి: ఉపాధ్యాయులు పాఠం చెప్పే ముందే ఆ అంశాన్ని ఒకసారి చదువుకుని వెళ్లాలి. క్లాసులో శ్రద్ధగా విని, ఇంటికి వెళ్ళాక మళ్ళీ రివిజన్ చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.యోగాతో ఏకాగ్రత ఉదయాన్నే నిద్రలేచి యోగా చేయడం వల్ల మనసు అప్రమత్తమవుతుంది, ఇది చదువుకు ఎంతో మేలు చేస్తుంది.అభివృద్ధికి కలెక్టర్ ఆదర్శం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, విజయవాడ మాల్స్‌లో ఉండే తరహాలో అత్యాధునిక సౌకర్యాల తో ఈ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషకరమన్నారు. పర్యావరణ రక్షణ ఎండల తాపాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి గుర్రపుడెక్కతో చాపలు, బుట్టలు తయారు చేయడం గొప్ప విషయమని, నియోజకవర్గంలోని మల్లేశ్వరం, చేవేంద్రలలో నైపుణ్య కేంద్రాల ద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం కలెక్టర్ కృషికి నిదర్శనమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో కలెక్టర్ గారు నూటికి నూరు శాతం ఫలితాలు చూపిస్తున్నారని



ప్రశంసించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.శ్వాశాల ఆవరణలో కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా కాంపోస్ట్ గుంతను తవ్వి శ్రమదానం చేశారు.పస్వయం సహాయక సంఘాల మహిళలు గుర్రపుడెక్కతో తయారు చేసిన చాపలు, బుట్టలు మరియు కాంపోస్ట్ ఎరువుతో పండించిన కూరగాయలను అధికారులు ఆసక్తిగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శివప్రసాద్, జడ్పీ సీఈవో డాక్టర్ జే. అరుణ, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కానూరులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ





మచిలీపట్నం రూరల్ (ప్రజా భూమి) కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం కానూరు గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్థానిక స్వర్ణ గ్రామ కార్యాలయం మరియు గ్రామ ఆరోగ్య కేంద్రం (విలేజ్ హెల్త్ క్లినిక్) ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోపు సత్యనారాయణ స్వయంగా విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు గ్రామ సచివాలయ పరిసరాలను శుభ్రం చేసి, గ్రామస్తుల్లో స్ఫూర్తిని నింపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ విని యో గాన్ని పూర్తిగా అరికట్టాలని ఆయన కోరారు.ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేరువే రుగా సేకరించి, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచిం చారు. వ్యక్తిగత బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుంది. ప్రజలంతా సమన్వయంతో పనిచేసి కానూరును ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి అనిగోపు సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామ పరిశుభ్రతపై అందరితో కలిసి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రటరీ వర ప్రసాద్, VRO సుబ్బయ్య దాస్, పీత రాము, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, గణపబత్తుల నాగ పాము, గణపబత్తుల యేసురాజు, పట్టపు శివన్నారాయణ, పట్టపు అబ్బులు, పోసిన వెంకటేశ్వరరావు, ఒడుగు ప్రేమ్ కుమార్, ఒడుగు యేసురాజు, స్వర్ణ గ్రామ సిబ్బంది, ANM & హెల్త్ సిబ్బంది, అంగనవాడి కార్యకర్తలు, బుక్ కీపర్స్, గోకపై విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల పరిరక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు మంత్రి కొల్లు రవీంద్ర



**-ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి జల హారతి - జలధార'లో పాల్గొన్న మంత్రి -చిన్న అవుటపల్లిలో స్వయంగా నీటి గుంత తవ్వి మదానం చేసిన నేతలు -ఉపాధి హామీ పథకం అమలుపై మంత్రి ఆరా.. పర్యావరణ పరిరక్షణకు పిలుపు**

గన్నవరం/చిన్న అవుటపల్లి (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ): పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెంపే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం గన్నవరం నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. గన్నవరం మండలం చిన్న అవుటపల్లి గ్రామంలో నిర్వహించిన జలధార – జల హారతి కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , ప్రభుత్వ విప్ మరియు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.నేతల శ్రమదానం - నీటి సంరక్షణపై చైతన్యంఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్వయంగా క్షేత్రస్థాయిలోకి దిగి, నీటి గుంత తవ్వకంలో పా ల్గొని శ్రమదానం చేశారు. భూమిలో పడే ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాల్సిన అవస రం ఉందని, జల వనరుల పరిరక్షణలో ప్రజ లందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.నీటి బొట్టు.. జీవకో టికి ప్రాణాధారం. నీటిని వృధా చేయ కుండా సంరక్షించడం మనందరి బాధ్యత.ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో చేపడుతోందని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో గన్నవరం ప్రగతిగన్నవరం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా నిరంతరం శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఎమ్మెల్యే తో కలిసి మంత్రి ఉపాధి హామీ పథకం అమలు తీరును పరిశీలించారు. కూలీలతో మాట్లాడి పనుల వివరాలు, బిల్లుల చెల్లింపుల గురించి ఆరా తీశారు.జల వనరులకు శాస్త్రోక్తంగా హారతి ఇచ్చి, ప్రకృతిని గౌరవించాలని నేతలు సూచించారు. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న తీరును మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పచ్చదనం - పరిశుభ్రతతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే దిశగా ప్రతి గ్రామం అడుగులు వేయాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయం





**బిల్లు వీగిపోవడంలో రాహుల్ గాంధీ, ఖర్గే, షర్మిలమ్మల కృషి అమోఘం మోదీ సర్కార్ కుట్రలను తిప్పికొట్టిన ఇండియా కూటమి**

**జిల్లా అధ్యక్షులు అందే శ్రీరామ్ మూర్తి**

**దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం చేసేలా మహిళా రిజర్వేషన్ లింకు పెడతారా? : పవన్‌ధీర్ శానం**

మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

పార్లమెంటులో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం భారత ప్రజాస్వామ్య పరిరక్షణకు శుభపరిణామమని కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. శనివారం ఉదయం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం పట్టాభి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు.1. ఇండియా కూటమి పోరాట ఫలితం అందే శ్రీరామ్ మూర్తిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అందే శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ, పార్లమెంటులో 2/3 వంతు మెజారిటీ రాకపోవడంతో బిల్లు వీగిపోవడం ప్రజాస్వామ్య విజయమన్నారు. దీని వెనుక ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే మరియు ఏపీపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల చేసిన పోరాటం విశేషమని కొనియాడారు.2. ప్రజలను తప్పుదోవ పట్టించడమే మోదీ నైజం కొడమంచిలి చంద్రశేఖర్ జిల్లా జనరల్ సెక్రటరీ కొడమంచిలి చంద్రశేఖర్ మాట్లాడుతూ, 2023లోనే ఆమోదం పొందిన బిల్లును మళ్ళీ ప్రవేశపెట్టి మోదీ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్నారు. కేవలం 54 ఓట్ల తేడాతో



బిల్లును అడ్డుకుని ప్రజాస్వామ్యం తన సత్తా చాటిందని పేర్కొన్నారు.3. డిలిమిటేషన్ తర్వాతే మహిళా రిజర్వేషన్ శ్రీరామ పవన్‌ధీర్ శానంకాంగ్రెస్ నాయకులు శ్రీరామ పవన్‌ధీర్ శానం బిల్లులోని లోపాలను ఎత్తిచూపారు.మహిళా ప్రాతినిధ్యంపై అందరికీ ఏకాభిప్రాయం ఉన్నా, అమలు విధానంలో కేంద్రం తప్పు చేస్తోంది.పెరిగిన జనాభాకు అనుగుణంగా లోక్‌సభ స్థానాలు పెరగాలి. డీలిమిటేషన్ కమిషన్ ద్వారా రాష్ట్రాల వారీగా న్యాయమైన సీట్ల పంపిణీ జరగాలి.2011 జనాభా లెక్కల ఆధారంగా దక్షిణ రాష్ట్రాల సీట్లు తగ్గిపోయే ప్రమాదం ఉన్నందున, దానిని మహిళా రిజర్వేషన్‌తో ముడిపెట్టడం వల్లనే విభేదాలు వచ్చాయని వివరించారు.4. ఇది మహిళల ఓటమి కాదు.. శక్తుల విజయం: విస్సంశెట్టి భాస్కర్మహిళలను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీపై బీజేపీ చేస్తున్న కుట్రలను తిప్పికొడతామని విస్సంశెట్టి భాస్కర్ హెచ్చరించారు. ఇది మహిళల బిల్లు ఓటమి కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే శక్తుల విజయమని ఆయన అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో చిల్లికోటి ప్రసాద్, మైనార్టీ నాయకులు సయ్యద్ నూరుద్దీన్, అత్తర్ జమాని బేగం, షేక్ గౌస్, గరికిపాటి శంకర్, ప్రసాద్ చౌదరి, నల్లబోలు సామ్యూల్, కోడూరు మండల అధ్యక్షులు వెంకటేశ్వరరావు, వసంత నందిని తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల పవిత్ర హజ్ యాత్ర ప్రారంభం :మంత్రి కొల్లు రవీంద్ర

**గన్నవరంలో యాత్రికులకు వీడ్కోలు పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

**కూటమి ప్రభుత్వ అండతో సాకారం అవుతున్న ముస్లిల హజ్ కల రూ. లక్ష ఆర్థిక సాయం..**

**విజయవాడ విమానాశ్రయం నుండి యాత్ర షురూ**



గన్నవరం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) జీవితంలో ఒక్కసారైనా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లాలనే ప్రతి ముస్లిం సోదరుడి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గన్నవరం ఎస్.ఎం. కన్వెన్షన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యే నజీర్, మాజీ ఛైర్మన్ షరీఫ్, అబ్దుల్ అజీజ్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపి, పచ్చజెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు.మైనార్టీల అభివృద్ధికి కూట మి ప్రభుత్వం కట్టుబడి ఉంది కొల్లు రవీంద్రఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ముస్లిం సోదరుల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని గర్వంగా చెబుతున్నామన్నారు.ఆర్థిక తోడ్పాటు యాత్రికులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తరపున రూ. లక్ష ఆర్థిక సాయం అం దించడం అభినందనీయమన్నారు.రికార్డు స్థాయిలో ప్రయాణం: ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1,987 మంది హజ్ యాత్రకు వెళ్తుండగా, ఒక్క విజయవాడ నుండే 353 మంది ప్రయా ణించడం విశేషమన్నారు.ఘనంగా వీడ్కోలు పలికిన యార్లగడ్డ వెంకట్రావుగన్నవరం నియోజకవర్గ పరిధిలోని విమానాశ్రయం నుండి యాత్రికులు బయలుదేరడం పట్ల ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విమానాశ్రయం మరియు కన్వెన్షన్ హాల్ వద్ద అన్ని ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ఫొటోలు దిగి, వారి ప్రయాణం సుఖమయం కావాలని ఆకాంక్షించారు.పవిత్ర ప్రయాణం గన్నవరం ఎస్.ఎం. కన్వెన్షన్ నుండి యాత్రికులు ప్రత్యేక బస్సుల్లో విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆత్మీయ పలకరింపు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి ఒక్క యాత్రికుడిని పేరుపేరునా పలకరించి, పవిత్ర యాత్రలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలని కోరారు.మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూఖ్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించగా, యార్లగడ్డ వెంకట్రావు మరియు ఇతర నేతలు యాత్రికులకు వీడ్కోలు పలకడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, హజ్ కమిటీ సభ్యులు, ప్రభుత్వ అధికారులు మరియు యాత్రికుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలిసెట్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

### వై.జె.ఆర్.డి.ఎం.ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



మచిలీపట్నం (రూరల్ ప్రజాభూమి) స్థానిక వై.జె.ఆర్.డి.ఎం.ఎస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో పాలిసెట్ కోచింగ్ తీసుకుంటున్న విద్యా ర్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల భవిష్యత్తు, డిప్లొమా విద్య ప్రాముఖ్యతపై పలువురు వక్తలు దిశానిర్దేశం చేశారు.డిప్లొమాతో అపారమైన అవకాశాలుకళాశాల డిప్లొమా ఇంచార్జి టి. నాంచారయ్య మాట్లాడుతూ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులకు అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. సాంకేతిక రం గంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నా యని, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండికళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రవికుమార్ మాట్లాడుతూ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలిసెట్) కోసం కళాశాల యాజమాన్యం అందిస్తున్న ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యమైన శిక్షణ ద్వారా మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి వీరమాచినేని కిరణ్, ప్రిన్సిపాల్ టి. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ బి. నాగజ్యోతి, వివిధ విభాగాల అధిపతులు మరియు అధ్యాపక బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడ్డం రాజు హెచ్చరికతో దిగివచ్చిన బీసీవై పార్టీ

### పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలకు తమకు సంబంధం లేదని ప్రకటన



కృష్ణా జిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి) గడ్డం రాజు చేసిన ఘాటు విమర్శలు, డిమాండ్లపై బీసీవై పార్టీ (BCY) తక్షణమే స్పందించింది. పవన్ కళ్యాణ్ గారిపై జరిగిన అనుచిత వ్యాఖ్యలతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేసింది.బీసీవై పార్టీ వివరణ దీక్షకు సంఘీ భావం తెలిపే క్రమంలో ఒక నాయకుడు చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగతమని, పార్టీ సిద్ధాంతాలకు వాటికి సంబంధం లేదని పేర్కొంది.గౌరవిస్తాం తమ నాయకుడు బోడె రామచంద్ర యాదవ్ రాజకీయ ప్రత్యర్థులను ఎప్పుడూ గౌరవిస్తారని, వ్యక్తిగత దూషణలను ప్రోత్సహించరని వివరణ ఇచ్చారు.తమ పోరాటం కేవలం ప్రభుత్వ విధానాల పైనే తప్ప, వ్యక్తులపై కాదని బీసీవై పార్టీ స్పష్టత నిచ్చింది.మొత్తా నికి జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు తనదైన శైలిలో విరుచుకుపడటంతో, పవన్ కళ్యాణ్ పై అను చిత వ్యాఖ్యలు చేసిన అంశంలో బీసీవై పార్టీ ఆత్మరక్షణలో పడింది. గడ్డం రాజు చూపిన చొరవతోనే బీసీవై పార్టీ బహిరంగంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చిందని జనసేన శ్రేణులు భావిస్తున్నారు.

## యువతకు రాజకీయాల్లో స్థిరమైన ఎదుగుదల సాధ్యమే..!

**- నిరూపించిన టీడీపీ రాజ్యసభ సభ్యులు, జాతీయ ఉపాధ్యక్షులు సానా సతీష్ బాబు- ఆయన ఎదుగుదల.. యువతకు అదర్శం- కార్యకర్త నుంచి జాతీయ ఉపాధ్యక్షుడి వరకు సానా సతీష్ బాబు రాజకీయ ప్రస్థానం**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

భారతీయ రాజకీయాల్లో సాధారణ కార్యకర్త స్థాయి నుంచి జాతీయ స్థాయి నాయకత్వానికి ఎద గడం చాలా అరుదైన విషయం. అయితే, అలాం టి అవకాశాలను సృష్టించే రాజకీయ వేదికగా తెలుగుదేశం పార్టీ నిలిచిందనే విష యాన్ని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు రాజకీయ ప్రస్థానం స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఒక సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, క్రమంగా పార్టీకి కీలక వ్యూహకర్తగా, చివరకు జాతీయ ఉపాధ్యక్షుడి స్థాయికి ఎదిగిన విధానం, పార్టీ అంతర్గత వ్యవస్థలో ఉన్న సామర్థ్యాన్ని, క్రమశిక్షణను తెలియజేస్తోంది.ప్రారంభం నుంచి ప్రగతి దిశగా :2011లో పార్టీ క్రియాశీల కార్యకర్తగా రాజకీయ రంగంలో అడుగుపెట్టిన సతీష్ బాబు, మొదటి నుంచే చురుకుదనం, కట్టుబాటు, అంకితభావంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. స్థానిక స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా నాయకత్వ దృష్టిని ఆకర్షించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల విశ్వాసం, సంస్థాగత కట్టుబాటు, ప్రజలతో మమేకమయ్యే తీరు ఆయన ఎదుగుదలకు బలమైన పునాది అయ్యాయి.ఈ దశలోనే ఆయనలోని నిర్వహణా నైపుణ్యం, సమన్వయ సామర్థ్యం పార్టీ పెద్దల దృష్టికి వచ్చాయి. దాంతో క్రమంగా ఆయనకు పార్టీ లోపలి కీలక బాధ్యతలు అప్పగించబడుతూ వచ్చాయి. ఒక కార్యకర్త నుంచి బాధ్యతాయుత నాయకుడిగా మారే ప్రక్రియలో ఆయన చూపిన స్థిరత్వం, కృషి రాజకీయాల్లో ఎదగాలనుకునే యువతకు ఒక మార్గదర్శకంగా నిలుస్తోంది.

ఎన్నికల వ్యూహకర్తగా ప్రతిభ :2024 సాధారణ ఎన్నికలు సతీష్ బాబు రాజకీయ జీవితంలో కీలక మలుపు. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఎలక్షన్ కోఆర్డినేటర్‌గా నియమితులైన ఆయన, ఆ బాధ్యతను కేవలం పరిపాలనా కోణంలో కాకుండా వ్యూహాత్మకంగా నిర్వహించారు. స్థానిక సామాజిక సమీకరణలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార ప్రణాళికలు, మైక్రో మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో సమర్థవంతమైన సమన్వయం చూపించారు. ఆయన సమన్వయంతో ఆ ప్రాంతంలో 21మంది ఎమ్మెల్యేలు, 3 మంది ఎంపీలు విజయం సాధించడం విశేషం. ఈ ఫలితాలు కేవలం ఎన్నికల విజయాలుగా కాకుం డా, ఆయన వ్యూహాత్మక సామర్థ్యానికి నిదర్శ నంగా నిలిచాయి. ఎన్నికల రాజకీయాల్లో గ్రౌండ్ లెవల్ డైనమిక్స్‌ను అర్థం చేసుకుని వాటిని ఫలితాలుగా మార్చగల నాయకుడిగా ఆయన ప్రతిష్ఠ పెరిగింది. ఉద్యమాల్లో చురుకుదనం – యువగళం ప్రభావం :పార్టీ కార్యకలాపాల్లో మాత్రమే కాకుండా ఉద్యమాల్లో కూడా సతీష్ బాబు చురుకైన పాత్ర పోషించారు. నారా లోకేష్ చేపట్టిన "యువగళం" పాదయాత్రలో ఆయన పాల్గొనడం, యువతను పార్టీ వైపు ఆకర్షించడంలో కీలకంగా మారింది.

ఈ యాత్రలో ఆయన చేసిన గ్రౌండ్ కనెక్ట్ కార్యక్రమాలు, స్థాని క సమస్యలపై స్పందన, యువతతో నేరుగా మమేకమయ్యే విధానం పార్టీకి కొత్త శక్తిని అం దించాయి.అలాగే, నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం జరిగిన ఉద్యమాల్లో కూడా సతీష్ బాబు ముందుండి పోరాటం చేశారు. పార్టీకి అనుకూల పరిస్థితులు లేకపోయినా, కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపడం, సమన్వయం చేయడం, ఉద్యమాలను ముందుకు నడిపించడం వంటి అంశాల్లో ఆయన నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపించాయి.రాజ్యసభ నుం చి జాతీయ ఉపాధ్యక్షుడి వరకు :పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం, 2024 డిసెంబర్‌లో ఆయనను రాజ్యసభ సభ్యుడిగా నియమించడం ద్వారా విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఇది కేవలం వ్యక్తిగత పురోగతి మాత్రమే కాదు, పార్టీకి ఆయన అందించిన సేవలకు ప్రతిఫలం కూడా.ఇక 2026 ఏప్రిల్‌లో పార్టీ సంస్థాగత





మార్పుల నేపథ్యంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ, సీఎం చంద్రబాబు పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలనే లక్ష్యంతో కొత్త బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నారా లోకేష్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించగా, సానా సతీష్ బాబును జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమించడం పార్టీ భవిష్యత్ వ్యూహాలకు కీలకంగా మారింది.ఈ నియామకం ద్వారా పార్టీ సంస్థాగత నిర్మాణంలో యువ నాయకత్వానికి ప్రాధాన్యం పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సతీష్ బాబు వంటి నాయకులు జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణకు కొత్త దిశను అందిస్తారని భావిస్తున్నారు. సమన్వయం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు :జాతీయ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం, సతీష్ బాబు తన దృష్టిని కేంద్ర–రాష్ట్ర సమన్వయంపై కేంద్రీకరించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి నిధులు రాబట్టడం, పెట్టుబడులను ఆకర్షించడం, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు అందించడం వంటి అంశాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రత్యేకంగా ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహం, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చూపుతున్న చొరవ, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేంద్రంతో సమన్వయం పెంచడం ద్వారా రాష్ట్రానికి మరిన్ని అవకాశాలను తీసుకురావాలనే దిశగా ఆయన కృషి కొనసాగుతోంది.నాయకత్వంపై విశ్వాసం – భవిష్యత్ దిశఈ సందర్భంగా సతీష్ బాబు, తనపై నమ్మకం ఉంచిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలతో కలిసి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే, నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో పార్టీ మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ముగింపు: కార్యకర్తకు అవకాశమిస్తే నాయకత్వం ఎలా రూపుదిద్దుకుంటుందో…సానా సతీష్ బాబు రాజకీయ ప్రస్థానం ఒక వ్యక్తిగత విజయగాథ మాత్రమే కాదు; అది ఒక సంస్థాగత మోడల్‌కు ప్రతిరూపం. క్రమశిక్షణ, కృషి, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఉంటే, ఒక కార్యకర్త కూడా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగవచ్చని ఆయన ప్రయాణం చెబుతోంది.ఈ ప్రస్థానం, ముఖ్యంగా యువతకు రాజకీయాల్లో స్థిరమైన ఎదుగుదల సాధ్యమనే సందేశాన్ని ఇస్తోంది. పార్టీకి కట్టుబాటు, ప్రజలతో అనుసంధానం, సమర్థవంతమైన నిర్వహణ ఉంటే, రాజకీయాల్లో ఉన్నత స్థానాలు అందుబాటులో ఉంటాయని సతీష్ బాబు ఉదాహరణగా నిలుస్తున్నారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.